

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

మంగళవారం 02 07- 2025

4 పేజీలు



# కూటమి ప్రభుత్వ ఏడాది పాలన

# అన్ని వర్గాల ప్రజలు మెచ్చుకుంటున్నారు...

### సూపర్ సిక్స్ పథకాల అమలు గడపగడపకు తీసుకువెళ్లాలి...

### స్వపరిపాలన తొలి అడుగు టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి రామానాయుడు.





**పాలకొల్లు, జూలై 1,మనం ప్రతినిధి :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏడాది జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని, విజయాలను,సూపర్ సిక్స్ పథకాల అమలను గడపగడపకు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. ఈనెల రెండో తేదీ నుంచి నెలరోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాడు జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేస్తే నేడు పరిపాలన దక్షత గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను చక్కబెడుతూ మంచి పాలన అందిస్తున్నారన్నారు.పాలకొల్లులో లైన్స్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి రామానాయుడు పాల్గొని మాట్లాడారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సమావేశంలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతోనే పనిచేస్తుందన్నారు.రాష్ట్ర మంచి భవిష్యత్తు కోసమే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీల మంచి కలయికగా పేర్కొన్నారు.గత వైసిపి ఐదేళ్ల విధ్వంస పాలన నుంచి ప్రజా తిరుగుబాటుతో ప్రజా కూటమి ప్రభుత్వం ఏర్పాటయిందన్నారు. అరాచక పాలనకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ అని తెలిపారు.దేశంలో మరే రాష్ట్రం కూడా ఇవ్వనంత మొత్తాన్ని పెన్షన్ గా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఎన్టీఆర్ భరోసా పథకం కోసం 62 లక్షల 95 వేల మందికి, 32,520 కోట్ల రూపాయల మొత్తాన్ని కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు.తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా రూ 15 వేలు అందజేస్తూ తల్లిదండ్రులపై భారం తగ్గిస్తున్నామని, రాష్ట్రంలో 67 లక్షల 27వేల మందికి 15 వేల చొప్పున, 10,091 కోట్లు వెచ్చిస్తున్నట్లు చెప్పారు.కట్టెల పొయ్యిల కష్టాల నుండి ఆడపడుచులను ఆదుకోవాలనే సదుద్దేశ్యంతో దీపం పథకం ద్వారా ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని తెలిపారు.మహిళలకు వచ్చే ఆగష్టు 15 నుండి ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తామన్నారు.రైతులకు అండగా ఉండేందుకు,అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కేంద్రం ఇచ్చే 6వేలకు అదనంగా 14వేలు కలిపి, మొత్తం 20వేల చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులకు టిడిపి ఇంటింటి కార్యక్రమం పై వివరించారు. సమావేశంలో నాయకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పెచ్చెట్టి చంద్రమౌళి, నియోజకవర్గ టిడిపి సంస్తా గత ఎన్నికల పరిశీలకులు రవీంద్రనాథ్ ఠాగూర్, వెంకట ముత్యాలరావు, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, కోడి విజయభాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, పాముల రజిని కుమార్, కర్నేన రోజారమణి, గౌరు నాయుడు, మహమ్మద్ జానీ, బొప్పన హరికిషోర్, మాత రత్నరాజు, ఇంటి శ్రీరాముడు, పొట్నూరి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## అమరావతి నిర్మాణానికి నామా కొండబాబు లక్ష విరాళం



**తాళ్లపూడి, 1 జూలై (మనం న్యూస్ )** :అమరావతి నిర్మాణంలో భాగంగా తన వంతు సాయంగా తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు నామా కొండబాబు ఉదారత చాటుకున్నారు. కాపవరం లో ఏ.ఎం.సి గోడౌన్ వద్ద జరిగిన కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి కి నామా కొండబాబు తన సొంత నిధులనుండి లక్ష రూపాయల చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అందజేసారు. ఈ సందర్భంగా కొండబాబును ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు అధికారి బాబు సేవలు అభినందనీయం..

### నరసింహ-లక్ష్మి దంపతులకు ఘనసత్కారం..



**పాలకొల్లు, జూలై 1 : మనం ప్రతినిధి :** ఎస్ బి ఐ లో వివిధ హోదాల్లో సుమారు 35 ఏళ్ల పాటు సేవలందించిన ముక్కు లక్ష్మీనరసింహం ( బాబు) సేవలు అభినందనీయమని పలువురు బ్యాంక్ అధికారులు స్నేహితులు తెలియజేశారు. స్థానిక సిహెచ్ సత్యవతి లయన్స్ కమ్యూనిటీ హాలు నందు ఏర్పాటుచేసిన బాబు పదవి విరమణ అభినందన సభకు పలువురు బ్యాంక్ అధికారులు సంఘ నాయకులు, బి ఆర్ ఎం వి హై స్కూల్ పదో తరగతి 1981 బ్యాచ్ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు స్నేహితులు బ్యాంకు ఉద్యోగిగా బాబు సేవలందించడంతోపాటు సమాజంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని ప్రశంసించారు. అనంతరం నరసింహ - లక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు నారాయణ, తారక చక్రవర్తి, కే పి డి ప్రసాద్, జి ఎస్ ఎన్ మూర్తి, ఎన్ సత్యనారాయణ, చినిమిల్లి నాగేంద్ర కుమార్, కె. సుధీర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వంగ నరసింహారావు, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు వట్టం గణేష్ తదితరులు వేదిక అలంకరించి బాబు చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. కార్యక్రమానికి ముందుగా వివిఎస్ఎన్ మూర్తి, ఎం ఎన్ వి సాంబశివరావు ఆలపించిన మధుర గీతాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో బాబు మాతృమూర్తి కృష్ణవేణి, సతీమణి సూర్యకాంత ప్రభాతలక్ష్మి, కుటుంబ సభ్యులు ముక్కు రాంప్రసాద్, బేబీ సాయి లక్ష్మి, వెంకటసుబ్బలక్ష్మి, సూర్య కుమారి, పద్మావతి, లీలా మాధురి, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు కె. సాంబశివరావు, శ్రీనివాస్, సత్యనారాయణ, హనుమంతు, బాబ్జి, డివిఆర్, కేదార్, వెంకటేశ్వరరావు, గోపి, దాసరి మహేష్, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ గా చేసే సేవలు ఆరోగ్యకరమైన సురక్షితమైన సమాజంగా మారుస్తాయి.

### విస్తరణ అధికారి గుడాల హరిబాబు.




పాలకొల్లు, జూలై 1,మనం ప్రతి నిధి :ప్రపంచ డాక్టర్స్ డే సందర్భంగా ఎం పి హెచ్ ఈ ఓ. సి హెచ్ ఓ. అసోసియేషన్ మరియు ఎన్జీవో ల ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి గీతాబాయి మరియు జిల్లా కార్యాలయంలో డాక్టర్స్ కు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుడాల హరిబాబు మాట్లాడుతూ డాక్టర్స్ గా రోగుల పట్ల అవిశ్రాంత ప్రయత్నాలు. త్యాగాలు. మరియు కృషి ప్రపంచాన్ని ఆరోగ్యకరమైన. సురక్షితమైన సమాజంగా మారుస్తాయి. మీ జ్ఞానం మరియు వైద్యం. స్పర్శ. అవసరం లో ఉన్నవారికి ఓదార్పునిస్తుంది .ఈరోజు వైద్యులు సమాజానికి చేసే అపారమైన సహకారాన్ని నైపుణ్యం ఓర్పు జీవితాలను మెరుగుపరచడంలో అందరికీ స్ఫూర్తినిస్తాయి. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఎన్. మూర్తి. సుకుమార్. కే శాంతమూర్తి. విల్సన్ బాబు. కే అప్పారావు. నాగరాజు. జి ఉదయ్ చందర్. తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ కేంద్రాలపై ఉక్కుపాదం...

### బెల్లం ఊట కనబడితే తాట తీస్తున్న సీఐ రమేష్ బాబు

### 1500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం, 20 లీటర్ల సారా స్వాధీనం



**కుక్కనూరు జులై 01. ( మనం న్యూస్ ).** : ఏజెన్సీ ప్రాంతాల్లో గుడుంబా నిర్మూలన కోసం గుడుంబాను తయారీ, విక్రయాలు చేసే వారిపై ఉక్కుపాదం మోపే విధంగా డీఎస్పీ వెంకటేశ్వర రావు సూచనలతో స్థానిక సీఐ రమేష్ బాబు కుక్కునూరు లో సీఐ గా పదవి భాధ్యతలు చేపట్టిన నాటి నేటి వరకు మండలంలో గుడుంబా స్థావరాలు పై దాడులు చెయ్యడం ఆ వెంటనే తహసీల్దార్ దగ్గర బైండోవార్ కేసులు నమోదు చేసి సారా తయారీ దారుల్లో గుండెల్లో రైళ్ళు పరిగెత్తిస్తున్నారు. మండల శివారున సైతం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిన రమేష్ బాబు మండలం లోని నాటు సారా తయారీ స్థావరాలపై ఉక్కు పాదం మోపుతూ మంగళవారం నాడు కూడ స్థానిక సీ ఐ రమేష్ బాబు తమ సిబ్బందితో కలిసి కిన్నెరసాని వాగు వద్దున దొంగచాటుగా నాటు సారా తయారీ జరుగుతున్న ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల సందర్భంగా 1500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడం, 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కుక్కునూరు సీఐ రమేష్ బాబు మాట్లాడుతూ ఏజెన్సీ లో నిషేధిత మద్యపాన పదార్థాల తయారీకి ఎట్టి పరిస్థితుల్లోను ఉపేక్షించమని. నాటు సారా తయారీ, నిల్వ, విక్రయాలలో పాల్గొనేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము అని, గ్రామీణ ప్రాంత ప్రజలు అందరికీ ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రం తో మద్యం దుర్వినియోగాన్ని నివారించడంలో కుక్కునూరు పోలీస్ శాఖ ముందుంటుంది అని పేర్కొన్నారు. ఇలాంటి అక్రమ చర్యలపై సమాచారం అందించే వారి యొక్క వివరాలను గోప్యతను కాపాడుతూ, తగిన చర్యలు తీసుకుంటామని కుక్కునూరు సీఐ రమేష్ బాబు తెలిపారు.

# ఖరీఫ్ 2025 కోసం ఎస్ బి ఐ జనరల్ ఇన్సూరెన్స్ '9వ పంట బీమా వారం' అవగాహన ప్రచారాన్ని ప్రకటించింది

## ఖరీఫ్ 2025 కంటే ముందు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ( పి ఎం ఎఫ్ బి వై ) కింద రైతులకు అవగాహన కల్పించడానికి మరియు నమోదును ప్రోత్సహించడానికి వారం రోజుల కార్యక్రమం

**విజయవాడ జూలై 1( మనం న్యూస్ )**భారతదేశంలోని ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన ఎస్ బి ఐ జనరల్ ఇన్సూరెన్స్, ఖరీఫ్ 2025 సీజన్ కోసం అమలు చేస్తున్న రాష్ట్రాల్లో తన 'పంట బీమా వారం' అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ వారం రోజుల కార్యక్రమం రైతులకు పంట బీమా ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం మరియు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ( పి ఎం ఎఫ్ బి వై ) కింద నమోదును ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. వాతావరణ ప్రేరిత ప్రమాదాల నుండి రైతులను రక్షించడంలో పంట బీమా యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, %వాదీ×% జనరల్ ఇన్సూరెన్స్ జూలై 1 నుండి జూలై 7 వరకు వారంలో సమాచారం, విద్య మరియు కమ్యూనికేషన్ ( ఐ ఈ సి ) కార్యకలాపాల యొక్క విస్తృత శ్రేణిని ప్రారంభించింది. ఈ ప్రయత్నాలు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, అస్సాం, తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్‌తో సహా ఆరు కీలక రాష్ట్రాలలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలను కవర్ చేస్తాయి, ఇవి సాంప్రదాయ మరియు ఆధునిక కమ్యూనికేషన్ వ్యూహాలను కలిపి గరిష్టంగా చేరుకోవడం మరియు ప్రభావాన్ని పెంచుతాయి. ఈ ప్రచారంలో భాగంగా, ఫసల్ బీమా పాఠశాలలు, పెద్ద ఎత్తున రైతు వర్క్‌షాప్‌లు మరియు అవగాహన మరియు పరస్పర చర్యను పెంపొందించడానికి రూపొందించబడిన వివిధ కార్యకలాపాలు వంటి ఆన్-గ్రౌండ్ ఎంగేజ్‌మెంట్‌ల శ్రేణి ఉంటుంది. అంతేకాకుండా, మహిళా రైతుల కోసం ప్రత్యేక అవుట్‌రీచ్ సెషన్‌లు నిర్వహించబడతాయి, యువత దృష్టి సారించిన వర్క్‌షాప్‌లు పాఠశాలలు మరియు కళాశాలలలో తదుపరి తరం వ్యవసాయ నాయకులలో అవగాహన పెంపొందించడానికి జరుగుతాయి. ఈ చొరవ గురించి మాట్లాడుతూ, ఎస్ బి ఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండి అండ్ సీఈవో నవీన్ చంద్ర ఝా మాట్లాడుతూ, "వాతావరణ మార్పుల వల్ల తలెత్తే పెరుగుతున్న అనిశ్చితి నుండి రైతులను రక్షించడంలో %ూవీఖీదీ% కీలక పాత్ర పోషిస్తూనే ఉంది. %వాదీ×% జనరల్‌లో, మా లక్ష్యం రక్షణ కల్పించడమే కాకుండా రైతులకు సమాచారం మరియు విశ్వాసంతో సాధికారత కల్పించడం. ఈ అంకితమైన అవగాహన ప్రచారం ద్వారా, జ్ఞాన అంతరాలను తగ్గించడం మరియు పథకం కింద మరిన్ని నమోదులను పెంచడం మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. బాగా సమాచారం ఉన్న రైతు రక్షిత రైతు." పి ఎం ఎఫ్ బి వై పథకం గురించి అవగాహన పెంచడమే కాకుండా, సమాజానికి అనుకూలమైన రీతిలో సందేశాలను అందించడానికి వీధి నాటకాలు, బైక్ ర్యాలీలు మరియు సాంస్కృతిక ప్రదర్శనలు వంటి ఆకర్షణీయమైన అట్టడుగు కార్యకలాపాలను అమలు చేయడం కూడా ఈ ప్రచారం లక్ష్యం. ఇంకా, సంస్థాగత సహకారం కీలకమైన అంశం, రాష్ట్ర మరియు జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు, సాధారణ సేవా కేంద్రాలు (%జూజ%లు) మరియు వ్యవసాయ-స్టేక్‌హోల్డర్లు పాల్గొనే షెడ్యూల్ చేయబడిన సమావేశాలతో బలమైన అట్టడుగు స్థాయి అమలును నిర్ధారించడం జరుగుతుంది. దాని ప్రభావాన్ని పెంచడానికి, ఈ ప్రచారం వివిధ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ప్రాంతీయ కంటెంట్‌ను ఉపయోగించుకుంటుంది, సమాచార పోస్టల శ్రేణి, అధికారులు మరియు ప్రభావశీలుల నుండి వీడియో స్నిప్పెట్‌లు, ఆకర్షణీయమైన రైతు సాక్ష్యాలు మరియు ఆకర్షణీయమైన దృశ్య కథనాలను కలుపుతుంది. సంవత్సరాలుగా నిరంతర ప్రయత్నాల ద్వారా, ఎస్‌బిఐ జనరల్ గ్రామీణ జీవనోపాధిని రక్షించడానికి మరియు భారతదేశ వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ వృద్ధికి దోహదపడటానికి తన నిబద్ధతను స్థిరంగా పునరుద్ఘాటించింది.

# సంక్షేమంలోనూ...అభివృద్ధిలోనూ మనమే ముందున్నాం

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు.



**కొతపేట జులై 01 మనం న్యూస్.** ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. కొత్తపేట కాపు కళ్యాణమండపంలో మంగళవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంగా ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేసిందన్నారు. సదరు మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రత్యర్థులు రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టేలా అమలు చేస్తున్న కుట్రలను కూడా వారికి వివరించాలని తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో కోనసీమ డెల్టా రైతాంగానికి ఉపగియగపడేలా లొల్ల లాకులు అభివృద్ధి, పర్యాటకంగా పిచ్చుకలంక అభివృద్ధి తదితర కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. నాయకులు, కార్యకర్తలు నామోషీ లేకుండా ప్రజల్లోకి వెళ్లి చేసిన పనులు చెప్పడంతో పాటు, అమలు కాని పనులు ఎందుకు అవ్వలేదో చెప్పాల్సిన బాధ్యత కూడా ఉందన్నారు. 2014- 19లో అభివృద్ధి, సంక్షేమ రెండు అమలు చేసినా చేసింది చెప్పుకోలేక 2019లో నష్టపోయామన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఎప్పటికప్పుడు చేసిన పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గత వైసిపి హయంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని, కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే పారిశ్రామిక వేత్తలు ఈ ఏడాదిలో రూ. 9.34 వేలకోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకోవడం జరిగిందన్నారు. దీని ద్వారా 8.50 లక్షల ఉద్యోగాలు వస్తాయని, టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు రాష్ట్రానికి తరలివచ్చాయని తెలిపారు. సంక్షేమంలో సైతం దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని ఇందుకు ఏడాదికి 34వేల కోట్లు అవుతుందన్నారు. మత్స్యకార భరోసా కింద రూ. 250 కోట్లు, తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు ఇప్పటికే నగదు జమచేశామని తెలిపారు. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ తుది అంకానికి చేరిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ. 5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామని, త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు అందజేస్తామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. అర్చకులకు రూ. 15 వేలు, నాయీ బ్రాహ్మణులకు రూ. 15 వేలు, పాస్టర్లకు రూ. 5వేలు, ఇమామ్ మౌజన్లకు రూ. 5 వేలు, రూ. 10 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నామని తెలిపారు. అమరావతి నిర్మాణం పరుగులు పెడుతుందని, ఏడాదిన్నరలో పోలవరం పూర్తవతుందని తెలిపారు. వాట్సాప్ గవర్నన్స్ సేవలను ఆగస్టు నెలకు 703కు పెంచడం, క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేయడం ద్వారా టెక్నాలజీ వాడకంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉండేలా ముందడుగు వేస్తున్నామన్నారు. ఇదే క్రమంలో



ప్రతిపక్ష హోదా లేని పనికిమాలిన పార్టీ మాత్రం రాష్ట్ర ప్రభుత్వంపై విషం చిమ్ముతుందని, కులం, మతం పేరుతో రెచ్చగొడుతున్నవారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇప్పటి ప్రభుత్వంలో జరుగుతున్న మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్ళి, 2029లో గెలుపే లక్ష్యంగా ముందుకువెళ్ళాలని ఆయన నాయకులకు, శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జూలై 2వ తేదీ నుండి జరిగే ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, పరిశీలకులు పలివెల ప్రకాష్ మరియు నాలుగు మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ప్రైమరీ కేర్ విజన్ సెంటర్ ప్రారంభం





**గుంటూరు జూలై 1 మనం న్యూస్** : అమరావతి రాజదాని నగరానికి చేరువలోని తుళ్ళూరు మండలం మందడం గ్రామంలో విజయవాడ ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్ వారి ప్రైమరీ కేర్ విజన్ సెంటర్ ఏర్పాటు చేశారు. మందడం లోని స్థానిక లైబ్రరీ సెంటర్, శివాలయం సమీపంలో ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ గుళ్ళపల్లి నాగేశ్వర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మందడం విజన్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సెంటర్ తమకు 278 వ విజన్ సెంటర్ గా చెప్పారు. ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్యశాల 1987లో స్థాపించబడినదని, ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి సహకారంతో అంధత్వ నివారణ మరియు సమగ్ర నేత్ర ఆరోగ్య సదుపాయాల సేవా కేంద్రంగా పనిచేస్తున్నదన్నారు. ఈ కేంద్రంలో ప్రాథమిక దృష్టి సంరక్షణా, పరిసర గ్రామాల ప్రజలకు ఉత్తమమైన నేత్ర సంరక్షణా సేవలను అందించమందన్నారు. ఎల్ వీ పీఈఐ అమరావతి ప్రాంతంలోని 29 గ్రామాలలో నేత్ర సంరక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, స్థానికంగా నియమించబడిన విజన్ గార్డియన్లు/కమ్యూనిటీ కంటి ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి, వారిని పరీక్షించి, అవసరాన్నిబట్టి చికిత్స కొరకు ప్రైమరీ కేర్ విజన్ సెంటర్ నకు పంపుతారన్నారు. ఈ సెంటర్ నందు రోగులకు ప్రధాన వైద్యశాలతో ఫోన్ సంప్రదింపులు (టెలి కన్సల్టేసన్) చేసే సౌకర్యం కలిగి ఉంటుందని, ఈ కేంద్రం ప్రాథమిక కంటి పరీక్షలను నిర్వహించి చికిత్సలను అందిస్తుందన్నారు. ఎలాటి కంటి సమస్యలు ఉన్న వారైన ఈ కేంద్రంను సంప్రదించ వచ్చునని, శస్త్రచికిత్సలు అవసరమైతే విజయవాడ లోని ఎల్.వి.ప్రసాద్ ప్రధాన నేత్ర వైద్యశాలకు పంపటం జరుగుతుందని తెలిపారు. అనారోగ్యం లేదా ఇతరత్రా కారణములు వలన స్వయంగా ఈ సెంటర్ నకు రాలేని వారికి ఇంటి వద్దనే వైద్య సేవలను అందిస్తారన్నారు. ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్యశాలలో శిక్షణ పొందిన విజన్ టెక్నీషియన్స్ ఈ కేంద్రంలో కంటి పరీక్షలను నిర్వహిస్తారని, గ్లాకోమా మరియు రెటీనా వంటి కంటి వ్యాధులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఇక్కడ నిర్వహిస్తారని చెప్పారు. నిపుణుల అభిప్రాయాల కోసం సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ తోటి టెలీ కన్సల్టెన్సీ నిర్వహిస్తారన్నారు. గ్రామీణ ప్రజలకు నేత్ర పరిరక్షణ పట్ల, నేత్ర వ్యాధులు గురించి తెలియ చెప్పి వారికి ఉచిత నేత్ర సేవలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎల్ వీ పీఈఐ సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎంపీడీవో కృష్ణ సేవలు ప్రశంసనీయం

## పదవి విరమణవేడుకల్లో పలువురు ప్రశంసలు.

**రావులపాలెం జులై 01 మనం న్యూస్.** డిప్యూటీ ఎంపీడీవో గా సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించిన గంగుల కృష్ణ సేవలు ఎంతో ప్రశంసనీయమని ఎంపీడీవో ఇ.ఉమామహేశ్వరరావు, డిఎల్‌డిఓ టి.వి.రాజేశ్వరరావు, డిఎల్పీఓ ఏ.రాజులు కొనియాడారు. కృష్ణ పదవి విరమణ వేడుకలు ఊబలంక ఎస్ఎస్ ఫంక్షన్ హాల్లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, వారు మాట్లాడుతూ ఎప్పుడూ అధికారి అనే దర్పం ప్రదర్శించకుండా కష్టపడి పని చేసే తత్వం కృష్ణలో ఉందన్నారు. పదవీ విరమణ చేసిన చివరి రోజు వరకూ విధినిర్వహణలో తన ప్రత్యేకతను చాటుకున్నారని ప్రశంసించారు. మండల పరిధిలో గ్రామ పంచాయతీ పరిధిలో సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషి చేసేవారిని జడ్పిటిసి కుడిపూడి శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాగే పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యదర్శులు కృష్ణ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చెందిన కృష్ణ మాట్లాడుతూ గోదావరికి అటువైపున గల ఆలమూరులో జన్మించి అక్కడే చదువుకుని ఉద్యోగం సాధించానని ఇప్పుడు గోదావరికి ఇవతల రావులపాలెంలో పదవీ విరమణ చెందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కృష్ణ వెంకటలక్ష్మి దంపతులను పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో మహేష్, మండలపరిషత్ ఎవొ కె.మంగ తాయారు, సీనియర్ అసిస్టెంట్ కె.శారద, జూనియర్ అసిస్టెంట్ విజయ్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు గజమాలతో ప్రత్యేకంగా సత్కరించి బంగారు ఉంగరాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పని చేసిన జ్ఞాపకాలను నెమరు వేసుకు న్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కృష్ణతో కలిసి పనిచేసిన పలువురు అధికారులు, ఉద్యోగులు, బంధువులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.



# కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 అమలు

## కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్.



**కొత్తపేట జులై 01 మనం న్యూస్.** కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నట్లు డిఎస్పి సుంకర మురళీమోహన్ ప్రకటన విడుదల చేశారు. ఈనెల ఒకటి నుండి జూలై నెల ఆఖరు వరకు కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలో గల పోలీస్ స్టేషన్లు కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు, పి గన్నవరం, అంబాజీపేట, అయినవిల్లి, నగరం, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలకు ఇది వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటి నుండి సబ్ డివిజన్ పరిధిలో ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి జరపడానికి వీలు లేదని, అటువంటివి జరపడానికి కొత్తపేట పోలీసు సబ్ డివిజన్ ఎస్ డి పి ఓ వద్ద ముందుగా అనుమతి పొందవలసి ఉంటుందని, ఈ విషయాన్ని అందరూ గమనించి, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న చర్యలకు ఎప్పటిలాగే అందరూ సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# చదువే జీవితాలకు వెలుగు



**పాలకొల్లు, జూలై 1,మనం ప్రతి నిధి :** పాలకొల్లు పట్టణం 22 వ వార్డు కొత్తపేట స్పెషల్ మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులు 48 మందికి వారికి అవసరమైన 5 వేల రూపాయలు విలువైన పుస్తకాలను వాకర్స్ క్లబ్ పాలకొల్లు తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు మంగళవారం విద్యార్థినీ విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మానవ జీవితాలలో నిజమైన వెలుగులు నింపగలిగేది చదువేనని విద్యార్థులందరూ చిన్నతనం నుండీ శ్రద్ధతో విద్యను అభ్యసించాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, బాసిన సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్రాంత్ విజయ్, సుధ తదితరులు పాల్గొన్నారు...

# డాక్టర్స్ గా చేసే సేవలు ఆరోగ్యకరమైన సురక్షితమైన సమాజంగా మారుస్తాయి.

## విస్తరణ అధికారి గుడాల హరిబాబు




**పాలకొల్లు, జూలై 1,మనం ప్రతి నిధి :** ప్రపంచ డాక్టర్స్ డే సందర్భంగా ఎం పి హెచ్ ఈ ఓ. సి హెచ్ ఓ. అసోసియేషన్ మరియు ఎన్జీవో ల ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి గీతాబాయి మరియు జిల్లా కార్యాలయంలో డాక్టర్స్ కు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుడాల హరిబాబు మాట్లాడుతూ డాక్టర్స్ గా రోగుల పట్ల అవిశ్రాంత ప్రయత్నాలు. త్యాగాలు. మరియు కృషి ప్రపంచాన్ని ఆరోగ్యకరమైన. సురక్షితమైన సమాజంగా మారుస్తాయి. మీ జ్ఞానం మరియు వైద్యం. స్పర్శ. అవసరం లో ఉన్నవారికి ఓదార్పునిస్తుంది .ఈరోజు వైద్యులు సమాజానికి చేసే అపారమైన సహకారాన్ని నైపుణ్యం ఓర్పు జీవితాలను మెరుగుపరచడంలో అందరికీ స్ఫూర్తినిస్తాయి. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఎన్. మూర్తి. సుకుమార్. కే శాంతమూర్తి. విల్సన్ బాబు. కే అప్పారావు. నాగరాజు. జి ఉదయ్ చందర్. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ డాక్టర్స్ డే



**పాలకొల్లు, జూలై 1,మనం ప్రతి నిధి :** రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి కర్రా జయ సరిత ఆద్వర్యంలో.. జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా పాలకొల్లు లోని న్యూ లైఫ్ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు మాజీ శాసనసభ్యులు డాక్టర్ త్సవటపల్లి సత్యనారాయణ ( బాబ్జి ):ని అభినందించి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి కర్రా జయ సరిత. డాక్టర్ శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రచార విభాగం ప్రదాన కార్యదర్శి పెచ్చేటి కృష్ణాజి, వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడఉమామహేశ్వరరావు.., జిల్లా యువజన విభాగం ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్, మామిడి శెట్టి చిట్టిబాబు, వీరా మల్లికార్జునుడు, శివకుమార్, కుమారి హేమలత జ్యోతి లక్ష్మి విమల తదితరులు పాల్గొన్నారు.

# 'దునియా కో రంగ్ దో' పేరుతో బిర్లా ఓపస్ పెయింట్స్ నూతన ప్రచారం




**గాంధీనగర్ జూలై 1 మనం న్యూస్:** ఆదిత్య బిర్లా గ్రూపునకు చెందిన గ్రాసిమ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలోని బిర్లా ఓపస్ పెయింట్స్, 'దునియా కో రంగ్ దో' అనే వారి కొత్త బ్రాండ్ ప్రచారాన్ని ప్రారంభించింది. భారతదేశపు కాలాతీత స్మారక చిహ్నాలకు ప్రాణం పోసే ఈ హృదయపూర్వక జాతీయ చొరవ ఐకానిక్ గేట్‌వే ఆఫ్ ఇండియాతో ప్రారంభమవుతుంది. ఇది రంగుల శక్తి దేశవ్యాప్తంగా గర్వం, అందం, పరివర్తనను ఎలా తిరిగి రేకెత్తించగలదో వెల్లడిస్తుంది. ఓపస్ బాయ్ ను పరిచయం చేసిన ప్రీమియర్ ప్రచారం విజయంపై ఆధారపడి, కొత్త ప్రచారం సెలెబ్రేటింగ్ కలర్స్ ఆఫ్ ఇండియా, 'దునియాకో రంగ్ దో' కథనం యొక్క పరిణామం. ఇది దృష్టిని మరింత ముందుకు తీసుకెళ్తూ, ఖాళీలను మాత్రమే కాకుండా దృక్కోణాలను కూడా మార్చే రంగు శక్తిని హైలైట్ చేస్తుంది. ఐకానిక్ స్మారక చిహ్నాలను తిరిగి ఊహిస్తూ, ఈ ప్రచారం అందం అద్భుతాలకూ, కథనాలకూ మార్గం ఎలా చూపిస్తుందో వివరిస్తుంది. కుల రామకృష్ణ, పరిశీకులు పలివెల ప్రకాష్ మరియు నాలుగు మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా మాధవ్ ఎన్నికపట్ల జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా హర్షం



**రాజమహేంద్రవరం, మనం న్యూస్,జూలై 1:** ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా సీనియర్ నేత, బిసీ నాయకుడు అయిన పీవీఎన్ మాధవ్ ఏకగ్రీవ ఎన్నిక పట్ల తూర్పుగోదావరి జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దున్న సుమన్ బాబు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవ్ కు ఎబివిపి నుండి బీజేపీతో సహవాసం మొదలైందని, నిజాయితీతో కూడిన రాజకీయం చేస్తూ సమర్ధవంతమైన నాయకుడిగా మాధవ్ పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. 2024 ఎన్నికలలో కూటమి పార్టీల్లోని అభ్యర్థుల విజయానికి కష్టపడి పనిచేశారని పార్టీ తీసుకొనే నిర్ణయాలకు కట్టుబడి ఉంటారని,అందుకే బీజేపీ అధినాయకత్వం మాధవ్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవం గా ఎన్నుకున్నారని సుమన్ బాబు పేర్కొన్నారు.పార్టీ కోసం కష్టపడిన వారికి బీజేపీలో సరైన గుర్తింపు వస్తుందన డానికి ఇదే నిదర్శనమని దున్న సుమన్ బాబు అన్నారు. మాధవ్ ఏకగ్రీవ ఎన్నిక పట్ల బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు పి.యుగంధర్, జి.కేశవ, ఎం రవికుమార్, బి.నిరంజన్ బాబు,పి ధర్మ హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

### కలెక్టర్ నాగరాణి చేతులుమీదగా పింఛన్లు పంపిణి.

### మొత్తం రూ 96.51కోట్లు -పంపిణికి చర్యలు.



**పెనుమంట్ర జులై 1 మనం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక భరోసా నెలవారి పింఛన్ల పథకంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పెనుమంట్ర మండలం,ఆలమూరు గ్రామం ఇందిరమ్మ కాలనీలో పర్యటించి స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేసి వారి కుటుంబ యోగక్షేమాలు,ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు.ప్రతి నెల సచివాలయ సిబ్బంది లబ్దిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా, లేదా అంటూ ఆరా తీశారు. ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తున్నట్లు కలెక్టర్ కు లబ్ధిదారులు తెలియజేసారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఉదయం 6.00 గంటల నుంచి జిల్లాలో 4,600 సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.జిల్లా వ్యాప్తంగా 2,23,837 మంది లబ్దిదారులకు గాను 1.18 లక్షలు వృద్ధులు, 49 వేలు వితంతువులు, 6 వేల తొమ్మిది మంది ఒంటరి మహిళలు, 4,500 మంది మత్స్యకారులు, 2,500 మంది చేనేత, 27 వేల విభిన్న ప్రతిభావంతులు, వివిధ రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి మొత్తం రూ.96.51 కోట్లు పంపిణీకి చర్యలు చేపట్టామన్నారు. సాయంత్రానికి నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తయ్యేలా ఏర్పాటు చేశామని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు పితాని వెంకట్,పెనుమంట్ర తహాసిల్దార్ వై.రవి కుమార్, ఎంపీడీఓ ఎం.ఎస్ ప్రభాకర్ రావు,సర్పంచ్ మేడపరెడ్డి వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి ఎం.సుధారాణి,ఎంపీటీసీ పలివెల ఆశాలత,టిడిపి మండల అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, కడలి ఏడుకొండలు బిజెపి మండల అధ్యక్షులు రవి,తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, ఉద్యోగ, రైతు వ్యతిరేక లేబర్ కోడ్స్ (4)ని రద్దు చెయ్యాలి

### సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం.



**ఆత్రేయపురం జులై 01 మనం న్యూస్.** ఈ నెల 9న జరగబోయే సార్వత్రిక సమ్మెను విజయవంతం చెయ్యాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ సమ్మెలో పాల్గొనాలని కొబ్బరి వలుపు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్స్ పిలుపునివ్వడం జరిగింది. ఆత్రేయపురం మండలం లొల్ల లాకుల వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం మాట్లాడుతూ మనదేశంలో పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ, రైతు వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చిందని, వీటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులు, చట్టాలు వర్తించని కార్మికులు అందరూ బానిసత్వంలోకి నెట్టబడతారన్నారు. సంఘాల రిజిస్ట్రేషన్ అవకుండా ఈ కోడ్స్ అడ్డుపడతాయన్నారు.. జాతీయ జీవన ప్రయోజనాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం విద్యుత్తు, రవాణా, బ్యాంకులు, ఇన్సూరెన్స్, స్టీలు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తుందన్నారు. కొబ్బరి వలపు, దింపు, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డును పునర్దించాలని, పెండింగ్ లో ఉన్న క్లైమ్లను వెంటనే విడుదల చేయాలన్నారు. సమావేశం అనంతరం సమ్మె పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు దుళ్ళ పెద్ద శ్రీను, ప్రధాన కార్యదర్శి కేత రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పితాని వెంకటేశ్వరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతుకు బాసటగా రైతు నేస్తం

### పి.ఎసిఎస్ ఆధ్వర్యంలో ఋణాల పంపిణీ పై కరపత్రం ఆవిష్కరణ

### - రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ.

**రావులపాలెం జూలై 01 మనం న్యూస్.** రైతుల ఆర్థిక సుస్థిరతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు నేస్తం పథకం ప్రతీ రైతు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర తెలుగు రైతు ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ అన్నారు. మండల పరిధి గోపాలపురంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అధికారి నాగు అధ్యక్షతన జరిగిన రైతునేస్తం కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆకుల రామక్రిష్ణ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆకుల మాట్లాడుతూ డిసిసిబి బ్యాంకు రావులపాలెం బ్రాంచ్ సౌజన్యంతో గోపాలపురం పి.ఎసిఎస్ సొసైటీ రైతులకు ఋణాలను అందించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రతి రైతు కుటుంబం సుఖంగా ఉండాలని, విత్తనాల నుంచి విక్రయ దశ వరకు రైతులకు అండగా ఉండే విధంగా తెలుగు రైతు విభాగం కృషి చేస్తోందన్నారు. రైతు నేస్తం పథకం కింద రైతులకు తక్కువ వడ్డీపై లేదా వడ్డీలేని రుణాలు అందించడమే కాక, వారికి అవసరమైన వ్యవసాయ పరికరాల పంపిణీ తోపాటు మార్కెటింగ్ సాయం కూడా కల్పించడం అభినందనీయమని తెలిపారు. సొసైటీ దీర్ఘకాలిక ఋణాలైన భూమి అభివృద్ధి, బండి ఎడ్లు, ట్రాక్టర్ కొనుగోలు, ఫౌల్ట్రీ డైరీ, గొర్రెల కొనుగోలు, చేపల చెరువులు వంటి ఋణాలు అతి తక్కువ వడ్డీ కి




అందించడం జరుగుతుందన్నారు. అలాగే గృహ ఋణాలు, సహకార మార్ట్ గేజజ్ ఋణాలు, గోల్డ్ ఋణాలు అందించడమే కాకుండా రికరింగ్ డిపాజిట్లు పై ప్రత్యేక అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం గ్రామ జనసేన అధ్యక్షులు ఓదురి శివ, సొసైటీ సెక్రెటరీ నూకపెయ్యి సుధాకర్, యాళ్ల మునీశ్వరరావు, వంగా ఉమామహేశ్వరరావు, మెర్ల రామచంద్రరావు, మీసాల శ్రీను, వంగా నాని, గొర్రెల నాగరాజు, అయినవిల్లి తిరపయ్య కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటా ప్రచారంపై అవగాహన సదస్సు

### ఇప్పటివరకు చేసినవి, చేయవలసినవి, ప్రజలకు కావలసినవి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయండి.

### జ్యోతుల నెహ్రూ.

**జగ్గంపేట జూలై 1 : మనం న్యూస్ జగ్గం పేట :** స్థానిక గోకవరం రోడ్డులోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు ఎంపీటీసీలతో కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జూలై రెండవ తేదీ నుండి 30వ తేదీ వరకు నెల రోజులపాటు ఇంటింటికి వెళ్లి సంవత్సరంలో ప్రజలకు చేసిన కార్యక్రమాలు, చేయవలసిన కార్యక్రమాలు, ప్రజలకు కావలసిన కార్యక్రమాలు ప్రచారం నిర్వహించాలని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు, సంస్థ గత ఎన్నికల అబ్జర్వర్లు గొర్ల సునీత, తంగేళ్ల హరి కిషోర్ (బాబు) హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జులై



రెండవ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా నడిపిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ప్రకటించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం 4000 రూపాయలు ఏకకాలంలో పెంచి అందించారని, అన్నా క్యాంటీన్లు పునరుద్ధరించి పేదవారికి ఐదు రూపాయలకే కడుపునిండా అన్నం పెట్టారని, గృహిణులకు ఉచిత మూడు సిలిండర్ల పథకాన్ని అందించారని బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 13 వేల రూపాయల అందించారని, అదేవిధంగా మత్స్యకార భరోసా అందించారని ఆగస్టు 15వ తేదీ నుండి మహిళల ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తారని, జులై నెలలో కేంద్ర ప్రభుత్వ సాయంతో కలిపి అన్నదాత సుఖీభవ



అందిస్తామని సూపర్ సిక్స్ పథకాలు పూర్తి చేస్తామని ప్రజలకు తెలియజేయాలని, అదేవిధంగా ప్రజల అవసరాలను కూడా తెలుసుకుని ప్రభుత్వానికి తెలియజేసే బాధ్యత కూడా మనమే తీసుకోవాలని అన్నారు. నెల రోజులు పాటు ప్రభుత్వం అందించే కరపత్రం, నియోజవర్గంలో మనం అందించే కరపత్రం పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, అడపా భరత్ బాబు, పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కర్ రావు, మారిశెట్టి భద్రం, పో తుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ కేంద్రాలపై ఉక్కు పాదం...

### బెల్లం ఊట కనబడితే తాట తీస్తున్న సీఐ రమేష్‌బాబు

### -1500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం, 20 లీటర్ల సారా స్వాధీనం



**కుక్కునూరు జులై 01 ( మనం న్యూస్ ) :** ఏజెన్సీ ప్రాంతాల్లో గుడుంబా నిర్మూలన కోసం గుడుంబాను తయారీ, విక్రయాలు చేసే వారిపై ఉక్కుపాదం మోపే విధంగా డీఎస్పీ వెంకటేశ్వర రావు సూచనలతో స్థానిక సీఐ రమేష్ బాబు కుక్కునూరు లో సీఐ గా పదవి భాధ్యతలు చేపట్టిన నాటి నేటి వరకు మండలంలో గుడుంబా స్థావరాలు పై దాడులు చెయ్యడం ఆ వెంటనే తహసీల్దార్ దగ్గర బైండోవార్ కేసులు నమోదు చేసి సారా తయారీ దారుల్లో గుండెల్లో రైళ్ళు పరిగెత్తిస్తున్నారు. మండల శివారున సైతం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిన రమేష్ బాబు మండలం లోని నాటు సారా తయారీ స్థావరాలపై ఉక్కు పాదం మోపుతూ మంగళవారం నాడు కూడ స్థానిక సీ ఐ రమేష్ బాబు తమ సిబ్బందితో కలిసి కిన్నెరసాని వాగు వద్దున దొంగచాటుగా నాటు సారా తయారీ జరుగుతున్న ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల సందర్భంగా 1500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడం, 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కుక్కునూరు సీఐ రమేష్ బాబు మాట్లాడుతూ ఏజెన్సీ లో నిషేధిత మద్యపాన పదార్థాల తయారీకి ఎట్టి పరిస్థితుల్లోను ఉపేక్షించమని. నాటు సారా తయారీ, నిల్వ, విక్రయాలలో పాల్గొనేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము అని, గ్రామీణ ప్రాంత ప్రజలు అందరికీ ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రం తో మద్యం దుర్వినియోగాన్ని నివారించడంలో కుక్కునూరు పోలీస్ శాఖ ముందుంటుంది అని పేర్కొన్నారు. ఇలాంటి అక్రమ చర్యలపై సమాచారం అందించే వారి యొక్క వివరాలను గోప్యతను కాపాడుతూ, తగిన చర్యలు తీసుకుంటామని కుక్కునూరు సీఐ రమేష్ బాబు తెలిపారు.

## సెలవులు తీసుకోకుండా పెద్దిరాజు సేవలు అభినందనీయం

### తాసిల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్



**పాలకొల్లు, జూలై 1, మనం ప్రతినిధి :** సెలవులు సైతం తీసుకోకుండా ప్రజలకు రెవెన్యూ శాఖలో సబార్డినేట్ గా కుంచే పెద్దిరాజు సేవలందించడం అభినందనీయమని పాలకొల్లు తాసిల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్ అన్నారు. రెవెన్యూ డిపార్ట్మెంట్లో సబర్డినేట్గా విధులు నిర్వహించి పాలకొల్లు తాసిల్దార్ కార్యాలయంలో కుంచే పెద్దిరాజు పదవి విరమణ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో తాసిల్దార్ దుర్గ కిషోర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు వీఆర్వోలు సిబ్బంది, పెద్దిరాజు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా తాసిల్దార్ దుర్గా కిషోర్ చేతుల మీదుగా పెద్దిరాజు -దేవి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత పెద్దిరాజు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## జెఎసి ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ సమ్మె రెండవ రోజు

### ప్రభుత్వం మా సమస్యలు తీర్చే వరకు దశల వారి ఆందోళన

**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 1(మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం యూనియన్ ప్రెసిడెంట్ కంతేటి వెంకట్రావు అధ్యక్షతన 2 వరోజు సమ్మిలోభాగంగా జంగారెడ్డిగూడెం ఇంజనీరింగ్ కార్మికులు కరంట్ మరియు



కంప్యూటర్ ఆపరేటర్స్ దాదాపు 45 మంది కార్మికులు దశలివరీ ఆందోళనలు చేయడం జరిగింది ఈ సమ్మిలో యూనియన్ నాయకులు కార్మికులు పోల్గన్నారు కార్యదర్శి నిమ్మల సుబ్బారావు గౌరవ అధ్యక్షులు అయినాలా ముత్యాలరావు కొత్తూరు పెద్దలక్ష్మయ్య దోసరి నాగరాజు పెద్దనాగరాజు రవి వీర్రాజు వెంకన్న అనిల్ కుమార్ మురళి సుజాత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వద్దిపర్రు గ్రామంలో ఉచిత రక్తదాన శిబిరం

### గ్రామానికి చెందిన ఐఏఎస్ అధికారి పుట్టినరోజు సందర్భంగా నిర్వహణ.





**ఆత్రేయపురం జులై 01 మనం న్యూస్.** తమ గ్రామానికి చెందిన ఐఏఎస్ అధికారి పుట్టినరోజు సందర్భంగా తమ అభిమానాన్ని చాటుకున్నారు ఆ గ్రామ యువత. ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామానికి చెందిన ఐఏఎస్ అధికారి పల్లేటి రాజబాబు జన్మదిన సందర్భంగా గ్రామానికి చెందిన యువత తమ అభిమానాన్ని తలసీమియాతో బాధపడుతున్న పిల్లల కొరకు పల్లేటి ట్రస్ట్ అనేది నెలకొల్పి దాని తరఫున రక్తదాన శిబిరాన్ని స్వచ్ఛందంగా ఏర్పాటుచేసి తమ రక్తాన్ని ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహించి తమ గ్రామానికి చెందిన బిడ్డ అధికారి పట్ల వారుకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఆ గ్రామ యువత. ప్రస్తుతం ఐఏఎస్ అధికారి ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గాను, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈ శిబిరంలో సుమారు 30 మంది యువకులు రక్తాన్ని ఇవ్వగా కాకినాడకు చెందిన రెడ్ క్రాస్ సొసైటీ వారి బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తని సేకరించారు.

## డొక్కా సీతమ్మ పేరుతో భోజనశాల ఏర్పాటు అభినందనీయం

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**కొత్తపేట జులై 01 మనం న్యూస్.** ఆంధ్రుల అన్నపూర్ణగా పేరు గడించిన డొక్కా సీతమ్మ పేరుతో భోజనశాల ఏర్పాటు అభినందనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గొలకోటివారిపాలెంలో పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాన్ని మంగళవారం ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం 200 మందికి అన్నదానం నిర్వహించే విధంగా ఏర్పాటు చేసిన సీతమ్మ వారి భోజనశాల, పాంచాల రేవు ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం గొలకోటి మాధవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వస్త్ర దాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 50 మంది పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం



**రావులపాలెం జులై 01 మనం న్యూస్.** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ జులై 9న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం పిలుపునిచ్చారు. మండల పరిధి ఊబలంక లో మంగళవారం ఉల్లి సంచార ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బలరాం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనదేశంలో పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ, రైతు వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. ఈకోడ్ రద్దు చేయాలని లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులు, చట్టాలు వర్తించని కార్మికులు అందరూ బానిసత్వంలోకి నెట్టబడతారని ఆవేదన వ్యక్తం చేసారు. జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం విద్యుత్తు, రవాణా, బ్యాంకులు, ఇన్సూరెన్స్, స్టీలు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తుందన్నారు. రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం అయిన అనంతరం సార్వత్రిక సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కుచ్చు పాపారావు, ప్రధాన కార్యదర్శి మానుపాటి చిన్న,కోశాధికారి పువ్వల సూరన్న,కార్యదర్శి అవిడి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు కొలసాయి అధికసంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు చేసిన ట్రూ పాయింట్ విలేకర్ మూర్తిని అరెస్టు చేయ్యడం పట్ల కూటమి నాయకులు హర్షం....



**కుక్కునూరు, జులై 01 ( మనం న్యూస్ )** నియోజకవర్గం ఎమ్మెల్యే చిరి బాలరాజు మీద తప్పుడు వార్తలు రాసిన ట్రూ పాయింట్ న్యూస్ విలేకర్ అరెస్ట్ చేయడం చాలా ఆనందంగా ఉందని కుకునూర్ జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెటి యుగేందర్ హర్షం వ్యక్తం చేస్తూ, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నీతి నిజాయితీ వున్న నాయకుడు ఎమ్మెల్యే చిరి బాలరాజు అని అయన మా నియోజకవర్గం ఎమ్మెల్యే గా ఉండటం మా అదృష్టం అని నియోజకవర్గం అభివృద్ధికి అని విధాలుగా సహకరించే ర మంచి మనసున వ్యక్తి అని అలాంటి మనిషి మీద తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని, ఇలాంటివి భవిషత్తులో పునర్ధన అవ్వకూడదాన్ని ఎమ్మెల్యే మీద మరోసారి ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదని అయన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో మండల జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ, మోదూపురపు వెంకన్న బాబు, కుకునూర్ జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ సీతారామయ్య గంధం నాగరాజు , లక్ష్మణ స్వామి , జగదీష్ బీజేపీ మండల అధ్యక్షులు తూము వెంకన్న , బిజెపి కోశాధికారి లక్ష్మణ చార్యులు, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ పిచ్చుక హరిబాబు, ముli శెట్టి నరేష్,కుక్కునూరు టిడిపి సెక్రటరీ నరేంద్ర రాజు,ప్రసాద్, గరటం రమణ, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పేదల సేవలో డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 1 (మనం న్యూస్):** ఈరోజు చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు మండల ప్రధానకార్యదర్శి కుక్కల మాధవరావు బూత్ఇంచార్జ్ రాగాని శ్రీనివాసరావు మైనార్టీ సెల్ నాయకుడు పెంటు సాహెబ్ గోవాడ సత్యనారాయణ సచివాలయం సిబ్బంది మహిళ పోలీస్ శిరీష తదితరులు పాల్గొన్నారు

# దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా సందీప్ మాథుర్

## - సీనియర్ అధికారులతో జనరల్ మేనేజర్ సమీక్ష సమావేశం



**గాంధీనగర్ జులై 1 మనం న్యూస్ :** దక్షిణ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ మంగళవారనం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆయన 1988 బ్యాచ్ ఐఆర్ యస్ యస్ ఇ (ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నలింగ్ ఇంజనీర్) కేడర్‌కు చెందినవారు. విశాఖపట్నంలో ప్రధాన కార్యాలయం కలిగిన కొత్త సౌత్ కోస్ట్ రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌గా నియమితుడయ్యే ముందు, సందీప్ మాథుర్ రైల్వే మంత్రిత్వ శాఖలోని రైల్వే బోర్డులో ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/సిగ్నలింగ్‌గా పనిచేస్తున్నారు. సిగ్నలింగ్‌కు సంబంధించిన వివిధ సాంకేతిక పురోగతులు, విధానాలను అమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సందీప్ మాథుర్ తన కెరీర్‌ను ఉత్తర రైల్వే (ఇప్పుడు ప్రయాగ్‌రాజ్ డివిజన్, నార్త్ సెంట్రల్ రైల్వే) యొక్క అలహాబాద్ డివిజన్‌లో అసిస్టెంట్ సిగ్నల్, టెలికాం ఇంజనీర్‌గా ప్రారంభించారు, రైల్వే బోర్డు, ఉత్తర రైల్వేలు, ఉత్తర మధ్య రైల్వేలు, ఆగ్నేయ రైల్వేలతో సహా భారతీయ రైల్వేలలోని వివిధ జోన్‌లలో తన సుదీర్ఘ కెరీర్‌లో అనేక కీలక పదవులను నిర్వహించారు. ఝాన్సీ డివిజన్‌లో డివిజనల్ రైల్వే మేనేజర్, ఉత్తర మధ్య రైల్వేల చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ వంటి కొన్ని ముఖ్యమైన నియామకాలు ఉన్నాయి. ఆయన భారతీయ రైల్వేల పరిశోధన విభాగం అయిన ఆర్ డీఎస్ ఓలో కూడా పనిచేశారు. ఈ సమయంలో ఆయన భారతీయ రైల్వేల స్వదేశీ ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ "కవాచ్" యొక్క మొదటి ఆమోదం కోసం బృందానికి దర్శకత్వం వహించారు. ముఖ్యంగా, రావంగ్ నుండి మలేషియాలోని ఇపో వరకు డబుల్ లైన్ ప్రాజెక్టును విజయవంతంగా ప్రారంభించడంలో సందీప్ మాథుర్‌కు అంతర్జాతీయ అనుభవం ఉంది. ఇది చాలా ప్రశంసించబడింది, ఇది అంతర్జాతీయ స్థాయిలో భారతీయ రైల్వేల సామర్థ్యాలను ముందుకు తెచ్చింది. సందీప్ మాథుర్ సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో యస్సీఆర్ అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్, యస్సీఆర్ విభాగాల ప్రధాన అధిపతులు, ఇతర సీనియర్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆరు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు సమావేశంలో పాల్గొన్నారు. అధికారులను ఉద్దేశించి జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, రైల్వే కార్యకలాపాల భద్రతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. వర్షాకాలం నేపథ్యంలో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రయాణీకుల సౌకర్యాల ఏర్పాటును నిశితంగా పరిశీలించాలని, రైలు కార్యకలాపాల సమయపాలనను నిర్ధారించాలని ఆయన అధికారులకు సూచించారు. రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధితో సహా జోన్ అంతటా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నప్పుడు పని నాణ్యతను, భద్రతా మార్గదర్శకాలను పాటించాలని జనరల్ మేనేజర్ సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా దక్షిణ మధ్య రైల్వే జోన్ పనితీరును ఆయన ప్రశంసించారు, సిబ్బంది అంకితభావాన్ని ప్రశంసించారు.

# భద్రతా ప్రమాణాల్లో రాజీపడే ప్రసక్తే లేదు..

- ప్రతి పరిశ్రమలోనూ మాక్‌డ్రిల్స్ తప్పనిసరిగా నిర్వహించండి
- నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించాల్సిందే
- ప్రమాదాలు జరక్కుండా అత్యంత అప్రమత్తంగా ఉండాలి
- ప్రమాణాల విషయంలో నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు
- పకడ్బందీగా ఆఫ్ సైట్ అత్యవసర ప్రణాళిక రూపకల్పన
- డీసీజీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






విజయవాడ జూలై 1 మనం న్యూస్ : ప్రతి ప్రాణం అత్యంత విలువైనదని.. ప్రజల భద్రతకు తొలి ప్రాధాన్యమివ్వాల్సిందేనని, పరిశ్రమల భద్రతా ప్రమాణాల్లో రాజీపడే ప్రసక్తే లేదని, నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని పరిశ్రమల యాజమాన్యాలు, అధికారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.మంగళవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా క్రైసిస్ గ్రూప్ (డీసీజీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థల మార్గదర్శకాలకు అనుగుణంగా ఆన్‌సైట్, ఆఫ్‌సైట్ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని.. ముఖ్యంగా కర్మాగారాలు, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి, వైద్య ఆరోగ్యం తదితర శాఖలను సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని తొమ్మిది మేజర్ యాక్సిడెంట్ హజార్డ్ ఫ్యాక్టరీలు గ్యాస్ లీకేజ్, అగ్ని ప్రమాదాలు వంటివి జరక్కుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని, ప్రతినెలా లెవెల్-1 మాక్‌డ్రిల్స్, ఆర్నెల్లకోసారి లెవెల్-2 మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని స్పష్టం చేశారు. క్రమంతప్పకుండా తప్పనిసరిగా సేఫ్టీ ఆడిట్ నివేదికలు పంపాలన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి చోళమండలం ఎంఎస్ రిస్క్ సర్వీసెస్ సంస్థ రూపొందించిన ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ ముసాయిదాపై భాగస్వామ్య పక్షాలు సలహాలు, సూచనలు చేయాలని.. వాటిని పరిగణనలోకి తీసుకొని తుది ప్రణాళికను ఖరారు చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల్లో భద్రతా చర్యలపై విద్యార్థి దశలోనే అవగాహన పెంపొందించేందుకు వీలుగా ప్రభుత్వ ఐటీఐల్లోని 240 మంది విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని.. ఇదేవిధమైన చొరవను నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు. ఫ్యాక్టరీల్లో చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, క్రైసిస్ గ్రూప్ సభ్యులంతా ఎప్పటికప్పుడు కర్మాగారాల్లో భద్రతా చర్యలను పరిశీలించాలని, విస్తృత తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం కనిపించినా, కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, కర్మాగారాల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం.శివకుమార్‌రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు, కొండపల్లి పారిశ్రామిక సంఘం ప్రతినిధి ఎంఎస్.రామచంద్రరావు, డీపీవో పి.లావణ్య కుమారి, హెచ్‌పీసీఎల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, వీటీపీఎస్ తదితర పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు.

# విధ్వంసం నుండి వికాసం వైపు రాష్ట్రం అభివృద్ధి




**తాళ్లపూడి, 1 జూలై (మనం న్యూస్ ):**
ఎన్డీయే కూటమి చేపట్టిన సంస్కరణలు కారణంగా సంవత్సర కాలం నాటికి సంక్షేమ పథకాలు అందుకుని అనుభవిస్తున్న రాష్ట్ర ప్రజల్లో ఎంతో ఆనందాన్ని చూస్తున్నాని అదే తను కోరుకున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పి.4 కార్యక్రమ అమలుకు, చర్మకారుల పింఛన్ లబ్ధిదారుని ఇంటి వద్దనే అందించేందుకు చంద్రబాబు నాయుడు కొవ్వూరు నియోజక వర్గం తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామానికి విచ్చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి నిర్వహించిన పేదల సేవలో అనే కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రభుత్వం అందిస్తున్న పెంచన్లు తీసుకొంటున్న వారి మొఖాలలోని ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరై పెన్షన్ పంపిణీ చేసారు. మలకపల్లి గ్రామానికి చెందిన సనమండ్ర పోశి బాబు అనే వ్యక్తికి చర్మ కార పెన్షన్, గెద్దం కృష్ణ దుర్గ కు వితంతు పెన్షన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం కారణంగా ఆర్థిక విద్వంసం దారుణంగా జరిగిందని, దాని నుండి కోల్కోడానికి సంవత్సర కాలం పట్టిందని చెప్పారు. సుపరిపాలలోని ఒక్క సంవత్సరం పూర్తి చేసుకొని సంక్షేమ పథకాల అమలుకు ఆర్థిక ఇబ్బందులు దాటి ప్రారంభించామని చెప్పారు. చివరికి ఉద్యోగులకు కూడా సకాలంలో జీతాలు చెల్లించలేని పరిస్థితి గత ప్రభుత్వంలో చోటు చేసుకుందని అన్నారు. సంక్షేమాన్ని ఇస్తాము, పథకాలను అమలు చేస్తామని చెప్పినట్లుగానే, అభివృద్ధిని చేసి ఆదాయాన్ని సమకూర్చి సంక్షేమాన్ని పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ఆ దిశగా పనిచేస్తున్నామని తెలిపారు. అలాగే లబ్దిదారులతో మొఖాముఖీగా మాట్లడటంతో బంగారు కుటుంబంగా కొన్ని కుటుంబాలను గుర్తించి, వారి అభివృద్ధికి ముందుకు వచ్చిన కొంత మంది మార్గదర్శకులతో ముఖాముఖి మాట్లాడి, తల్లి లేని కేవలం తండ్రి కష్టం పైనే ఆధారపడి బ్రతుకుతున్న పేద కుటుంభం ములపర్తి శ్రావణి, ఆమె ఇద్దరి చెల్లెళ్ళ భాద్యత ను మండలం లోని ఠాగూర్ ఫ్యాక్టరీ ఎం.డి విశ్వనాథ్ రాజు అంగీకారంతో దత్తత తీసుకొంటున్నట్లు చెప్పారు. పి 4 పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయటం లో భాగంగా లక్ష బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే విధంగా మార్గదర్శకులకు గుర్తిస్తున్నామని, నిరుపేద కుటుంబాలను ఆదుకొనేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.

రాష్ట్రంలో ప్రప్రధమంగా పేదల సేవా కార్యక్రమం చేపట్టామని చెప్పారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన ప్రతిష్ట కలిగిన పోలవరం పూర్తి చేయ్యటానికి మళ్ళీ నాకే అవకాశం వచ్చిందని, 2027 పుర్తి చెయ్యాలని జలవనరుల శాకా మంత్రి నిమ్మల కు కూడా చెప్పానని బాబు అన్నారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి కోరి నట్లు డిగ్రీ కళాశాలకు స్వంత భవనం, గోధావరి పుష్కరాలలో కొవ్వూరు ప్రాముఖ్యత ను గుర్తించి మంచి అభివృద్ధిని అందిస్తానని హామీనిచ్చారు.

మలకపల్లి గ్రామంలోని ఆర్థిక పురోగతి ని సచివాలయ కార్యదర్శి కామేశ్వరి అనుమతితో ఉద్యోగి చామర్ధి శ్రీనివాస్ సభకు వెల్లడించారు.

రాక్షసులు రాజకీయాల్లోకి రాకూడదని, గంజాయి, డ్రగ్స్ వాడినా, ప్రోత్సహించినా తాట తీస్తానని, అధికారులు ప్రజల కోశం పని చేయాలని లేకుంటే ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

ఈ కార్య క్రమంలో మంత్రి కందుల దుర్గేష్, ఇరిగేషన్ శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, టి.వి రామారావు, కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరావు, ఎం.ఎల్.సి సోము వీర్రాజు, ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమని రామ కృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, సర్పంచ్ రాపాక రాజేశ్వరి, మద్దిపాటి ప్రకాశం, ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు, మండల టీడీపీ అధ్యక్షులు నామన పరమేశ్వరరావు, సిద్ధ దుర్గారావు, ఆర్.డి.ఓ రాణీ సుస్మిత, తాళ్ళపుడీ తాహశిల్దార్ లక్ష్మి లావన్య, ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, ఏ.పి.ఎం మంగాయమ్మ స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు

# ఆరోగ్యకర సమాజ స్థాపనలో వైద్యుల పాత్ర కీలకమని పేర్కొన్న మంత్రి దుర్గేష్

## సమాజహితమే ధ్యేయంగా వైద్యులు పనిచేయాలని సూచన

## నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రిలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి దుర్గేష్



నిడదవోలు జూలై 1 మనం న్యూస్ : ప్రాణం పోసే వాడు దేవుడైతే, ప్రాణాలను నిలబెట్టేవాళ్లు వైద్యులని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. జులై1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులందరికీ మంత్రి దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం నిడదవోలు పర్యటనకు వెళ్లిన మంత్రి దుర్గేష్ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులను కలిశారు. టీబీ భయం త్వరగా అంతమవ్వాలని, టీబీ నుండి జీవితాన్ని రక్షించుకోవచ్చని తెలిపే జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం పోస్టర్ ను మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిడదవోలులో వంద పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామన్నారు.ఆరోగ్యసమాజ స్థాపనలో వైద్యుల పాత్ర కీలకమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వైద్యుడు సరైన చికిత్స అందిస్తే మరో జన్మ పొందినట్లవుతుందన్నారు. అందుకే వైద్యో నారాయణ హరి అని వైద్యున్ని దేవుడితో పోలుస్తారని పేర్కొన్నారు.సరైన సమయంలో సరైన చికిత్స అందించి ప్రాణాలను కాపాడే మహోన్నత వ్యక్తులు డాక్టర్లు అని అన్నారు. వైద్యులు సమాజసేవలో ఇదే స్థాయిలో ముందుకు వెళ్లాలని కోరారు. సమాజ హితమే ధ్యేయంగా వైద్యులు పనిచేయాలని సూచించారు.యువ వైద్యులు తమ వృత్తిని దైవంగా భావించి సమర్థవంతంగా పనిచేసి పేరు తెచ్చుకోవాలని సూచించారు

# సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీ అనే కార్యక్రమం



**జంగారెడ్డిగూడెరూరల్ జులై 1 (మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో కూటమి నాయకులు విలేకరుల సమావేశం జరిగింది పట్టణ అధ్యక్షులు కోండ్రెడ్డి కిషోర్ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వరావు జనసేన నాయకులు చింతల నాని బిజెపి కొప్పాక శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ పిలుపు మేరకు జూలై 2వ తారీకు అనగా బుధవారం కాకర్ల కాంప్లెక్స్ వద్ద గల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద నుండ సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీ అనే కార్యక్రమం ప్రారంభించి జంగారెడ్డిగూడెం పట్టణ 29 వార్డుల్లో ఈ సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లి ఇంటింటికి తిరుగుతూ సూపర్ 6 లో భాగంగా ఇప్పటివరకు అమలు చేసిన అమలు చేయబోయే పథకాలు వివరించాల్సి ఉందని కావునా టిడిపి జనసేన బిజేపి కూటమి నాయకులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యాక్రమంలో సీనియర్ నాయకులు పరిమి సత్యనారాయణ జనసేన అధ్యక్షులు షేక్ పీర్లు పెనుమర్తి రాంకుమార్ పాతూరి అంబేద్కర్ కౌన్సిలర్స్ కరటూరి రమాదేవి తెలగారపు జ్యోతి అల్లూరి రామకృష్ణ బొబ్బర రాజు పాల్ గుమ్మడి ప్రసాద్ కొంచాడ దుర్గా వరప్రసాద్ షేక్ ముస్తఫా షేక్ యాకుబ్ మహంకాళి రాంబాబు అబ్బిన దత్తాత్రేయ రామాంజనేయులు తూటికుంట దుర్గారావు బుల్లియ్య కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కరూర్ వైశ్యా బ్యాంక్ తో క్షేమ జనరల్ ఇన్సూరెన్స్ బ్యాంక్ ఇన్సురెన్స్ భాగస్వామ్యం




**గాంధీనగర్ జులై 1 మనం న్యూస్:** భారతదేశపు గ్రామీణ, వ్యవసాయ ఆధారిత వర్గాలకు జంట ప్రయోజనం చేకూర్చేలా ప్రత్యేకంగా రూపొందించిన క్షేమ కిసాన్ సాథి బీమా పథకాన్ని అందించేందుకు కరూర్ వైశ్యా బ్యాంక్ (కేవీబీ), క్షేమ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ సంస్థలు వ్యూహాత్మక బ్యాంక్ ఇన్సురెన్స్ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి. కేవీబీ యొక్క గ్రామీణ, సెమీ అర్బన్ బ్యాంకింగ్ సామర్థ్యాలు, క్షేమ యొక్క సాంకేతికత ఆధారితమైన బీమా సేవల దన్నుతో అసంఖ్యాక కస్టమర్లకు సంపూర్ణ ఆర్థిక భద్రత కల్పించేందుకు ఇది తోడ్పడనుంది. కేవీబీ, క్షేమ మధ్య భాగస్వామ్యమనేది భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటి రైతులు, గ్రామీణ ప్రాంతాల ఎంట్రప్రెన్యూర్లకు భద్రత, స్థిరత్వం, ఎదిగేందుకు భరోసాను కల్పించాలన్న ఉమ్మడి లక్ష్య సాకారానికి కూడా తోడ్పడుతుంది.

# వైద్యులు ప్రాణదాతలు

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్

## ఆరోగ్యకర సమాజ స్థాపనలో వైద్యుల పాత్ర కీలకమని పేర్కొన్న మంత్రి దుర్గేష్

## సమాజహితమే ధ్యేయంగా వైద్యులు పనిచేయాలని సూచన

## నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రిలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి దుర్గేష్

**నిడదవోలు జూలై 1 మనం న్యూస్:** ప్రాణం పోసే వాడు దేవుడైతే, ప్రాణాలను నిలబెట్టేవాళ్లు వైద్యులని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. జులై1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులందరికీ మంత్రి దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం నిడదవోలు పర్యటనకు వెళ్లిన మంత్రి దుర్గేష్ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులను కలిశారు. టీబీ భయం త్వరగా అంతమవ్వాలని, టీబీ నుండి జీవితాన్ని రక్షించుకోవచ్చని తెలిపే జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం పోస్టర్ ను మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిడదవోలులో వంద పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామన్నారు.ఆరోగ్యసమాజ స్థాపనలో వైద్యుల పాత్ర కీలకమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వైద్యుడు సరైన చికిత్స అందిస్తే మరో జన్మ పొందినట్లవుతుందన్నారు. అందుకే వైద్యో నారాయణ హరి అని వైద్యున్ని దేవుడితో పోలుస్తారని పేర్కొన్నారు.సరైన సమయంలో సరైన చికిత్స అందించి ప్రాణాలను కాపాడే మహోన్నత వ్యక్తులు డాక్టర్లు అని అన్నారు. వైద్యులు సమాజసేవలో ఇదే స్థాయిలో ముందుకు వెళ్లాలని కోరారు. సమాజ హితమే ధ్యేయంగా వైద్యులు పనిచేయాలని సూచించారు.యువ వైద్యులు తమ వృత్తిని దైవంగా భావించి సమర్థవంతంగా పనిచేసి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

# సోనీ ఇండియా నుంచి బ్రావియా థియేటర్ సిస్టమ్ 6, బార్ 6 సౌండ్‌బార్లు




**గాంధీనగర్ జులై 1 మనం న్యూస్:** బ్రావియా థియేటర్ బార్ 6 (వైర్‌లెస్ సబ్ వూఫర్‌తో 3.1.2 ఛానెల్ సౌండ్‌బార్), బ్రావియా థియేటర్ సిస్టమ్ 6 (వైర్‌లెస్ రియర్ స్పీకర్‌లతో 5.1 ఛానెల్ హోమ్ థియేటర్ సిస్టమ్) విడుదల చేయటం ద్వారా సోనీ ఇండియా తమ బ్రావియా థియేటర్ పోర్ట్‌ఫోలియోను విస్తరించింది. సినిమాటిక్ ఆడియోను ఇంటికి తీసుకురావడానికి రూపొందించబడిన ఈ సౌండ్‌బార్‌లు శక్తివంతమైన సరౌండ్ సౌండ్, సౌకర్యవంతమైన బ్రావియా టీవీ ఇంటిగ్రేషన్, ప్రతి సినిమా, గేమ్, కచేరీ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించిన ఇంటెలిజెంట్ సౌండ్ టెక్నాలజీలను అందిస్తాయి. సోనీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ నయ్యర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "బ్రావియా థియేటర్ సిస్టమ్ 6, బార్ 6లతో, మేము భారతీయ గృహాలలో నిజంగా సినిమాటిక్ అనుభవాన్ని అందిస్తున్నాము. ఈ ఉత్పత్తులు అత్యుత్తమ సాంకేతికత, ఆవిష్కరణలను అందిస్తాయి. డాల్బీ అట్మాస్, వైర్‌లెస్ సౌలభ్యంతో పాటు శక్తివంతమైన 1000 వాట్ లీనమయ్యే శబ్ద అనుభవాన్ని అందిస్తున్నాయి. భారతీయ వినియోగదారులు మరింత గొప్ప ఆడియో విజువల్ అనుభవాలను డిమాండ్ చేస్తున్నందున, ఈ శ్రేణి ప్రీమియం హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు.